# ప్రేమకాటు

## కుమారి కె. కుమారి

"గురూ! బ్యూటీఫుల్"

"మార్వెలస్"

రాజశేఖర్ అతని స్నేహితుల చూపులు అటువైపు తిరిగాయి. వాళ్ళు నిలబడింది ఒక చెట్టుకింద. ఆచెట్టు విశ్వ విద్యాలయ ప్రాంగణంలోనిది. ఆ చెట్టుతో పాటు చాల చెట్లు, రకరకాల పూల మొక్కలు ఆ ప్రాంగణంలో వున్నాయి. అదొక తపోవనంలావుంది. కొమ్మ కొమ్మను, రెమ్మ రెమ్మను తాకి శృతిలా శబ్దం చేస్తోంది, తూర్పు దిశనుంచి వస్తున్న సముద్రపు గాలి. ఆ శృతికి గొంతు కలిపినట్లు చెట్లపై పక్షులు కిలకిలా రావం చేస్తూ ఎగురుతున్నాయి. ఆ విశ్వ విద్యాలయ ప్రాంగణంలో ఎన్నో ఏండ్లుగా మనుషుల్ని చదువుతున్న వృక్షాలు జ్ఞానాన్ని పొందిన మేధావుల్లా గంభీరంగా తలలూపుతూ, భక్తితో విశ్వ విద్యాలయంపై పువ్వులు రాలుస్తున్నాయి. ఇది చూసిన గడ్డిపరకలు రెపరెప లాడుతున్నాయి. సీతాకోక చిలుకలు తమకంటే అందంగా రంగురంగుల దుస్తుల్లో వున్న అమ్మాయిల చుట్టూ తెగ తిరుగుతున్నాయి.

వీళ్ళ చూపు దూరం నుంచి వస్తున్న అమ్మాయిల మీద పడింది. ఆ అమ్మాయిలూ వీళ్ళను చూశారు. అంత వరకు తుళ్ళుతూ, తూలుతూ సంతోషంగా మాట్లాడు కుంటూ వచ్చిన అమ్మాయిల ముఖాల్లో ఆనందం తుడిచేసినట్లయింది. అది చూసి అల్లరి మూకకు ఉత్సాహం ఇనుమడించింది.

రాజశేఖర్ అతని స్నేహితులు అంటే ఆ కాలేజీలో అందరికీ భయమే. ముఖ్యంగా ఆడపిల్లల కయితే మరీను రాజశేఖర్ తల్లిదండ్రులకు ఒకడే కొడుకు. ఎన్నో లక్షల ఆస్తికి వారసుడు. కాలేజీలో స్నేహితులకై డబ్బును చిల్లపెంకుల్లా ఖర్చుపెట్టగల స్తోమత గలవాడు. అందుకే ఆ కళాశాలలో అతను "కా" అంటే "కా", "కీ" అంటే "కీ" అని పాడే అందగాళ్ళ బృందం ఎక్కువే.

'ఉస్‌స్‌స్" అని మరో అబ్బాయి ఏరో ప్లేన్ దిగిన చప్పుడు చేశాడు.

బిక్కముఖాలు వేసుకొని బెదిరిన లేడి పిల్లల్లా నడుస్తున్న అమ్మాయిల అడుగులు తడబడు తున్నాయి అరికాళ్ళల్లో, చేతుల్లో చెమట పడుతోంది. తల వంచుకొని గబగబ నడుస్తున్నారు. చీర కుచ్చిళ్ళు కాళ్ళకు అడ్డుపడి. దివ్య కింద పడబోయింది, యింతలో నిలదొక్కుకుంది.

"ఒరేయ్! ప్లేన్ ఏరోడ్రమ్‌లో దిగుతోంది చూశావా" అన్నాడు ఒకడు.

"లేదురా"!

"ఛీ నువ్వు గుడ్డి వాడివిరా నీకా అదృష్టం లేదు".

అప్పుడు చూసుకుంది దివ్య, తన మెడలోని ఏరోప్లేన్ డాలర్ పైట మడతల్లోకి వెళ్ళిపోయి వుండటం.

అబ్బాయిల గుంపు గొల్లున నవ్వారు.

దివ్య కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. కోపంగా మెడలోని డాలర్ తీసి నేలమీద కొట్టింది.

నొక్కుల నొక్కుల జుట్టు, ఎరుపెక్కిన సోగదేలిన కళ్ళు, బుగ్గల్లోని ఎరుపంతా కళ్ళల్లో తేలిందేమో అన్నట్లు వింత అందాన్ని యిస్తుంటే, రాజశేఖర్‌కు ఆమెను ఏడిపించాలని పించింది.

"ఏయ్! నీపేరేవిటి" అడిగాడు.

"ఫైనల్ యియర్ స్టూడెంట్స్ అనేగా మీకీ గర్వం. 'మీకు భయపడి చెప్పాల్సిన అవసరం నాకు లేదు". అంది ధీమాగా ఆమె.

"చెప్పక పోతే నువ్విక్కడ నుంచి వెళ్ళలేవు" అన్నాడు అతను.

ఆమె స్నేహితులు –"ఎందుకొచ్చిన గొడవ చెప్పేయవే" అన్నారు భయంగా.

ఇక తప్పదన్నట్లు –"దివ్య" నిర్లక్ష్యంగా అంది దివ్య.

"ఇంటిపేరు లేదా?" అన్నాడు ఒకడు.

"టి" అంది ఆమె.

"ఓ మీయింటి పేరు 'టీ'లు, 'కాఫీ'లు అన్నమాట" రెట్టించాడు అతను.

"కాదు. తోటకూర" అంది వ్యంగంగా.

"ఏ తోటకు రమ్మంటావ్?" వెంటనే అడిగాడు అతను.

మళ్ళీ అందరూ నవ్వారు.

రాజశేఖర్ వైపు విసురుగా ఒక చూపు విసిరి. కసిరినట్లుగా అబ్బాయిల్నవైపు ఒకచూపు చూసి తన స్నేహితులతో కలిసి వెళ్ళిపోయింది క్లాస్‌లోకి దివ్య.

"నిలువవే వాలు కనుల దాన, వయ్యారి హంస నడకదాన" అని రాజశేఖర్, అల్లరిమూక పాడటం వెనక నుంచి వినిపిస్తూనే వుంది.

దివ్య క్లాసులో కూర్చుందన్న మాటేగాని మనసంతా అవమానంతో ఉడికి పోతోంది. దివ్య ఆ ఏడు కాలేజీలో కొత్తగా చేరింది. కాలేజీలో చేరిన మొదటి రోజు నుంచి వాళ్ళు యిలాగే అల్లరి చేస్తున్నారు. దివ్య ఆలోచనలు పసిగట్టిన శిల్ప "వాళ్ళ గురించి ఆలోచించటం వేస్ట్, మరచిపో పాతంభిను" అంది చెయ్యి నొక్కుతూ.

దివ్య మధ్య తరగతి కుటుంబానికి చెందిన పిల్ల. ఆత్మాభిమానం ఎక్కువే. తనని చదివించు కొనే స్థితిలో తల్లిదండ్రులు లేరు. ఇరవై నాలుగు గంటలు పెళ్ళి చేసి పంపించేయాలి అన్న ఆలోచనలతో వున్న తల్లిదండ్రుల్ని ఎంతో బతిమ లాడి కళాశాలలో చేరింది. ఈ గొడవలు యిలా పెంచుకుంటూ పోతే, తల్లిదండ్రులకు తెలిసిందంటే అసలు కాలేజికి పంపించరు. శిల్ప చెప్పినట్లు ఈ విషయం మరచి పోవడమే మంచిది, అని మనసును కుదుట పరచుకుంది ఆమె.

* * * * *

కళాశాలలో అరకు పిక్‌నిక్ ప్రోగ్రామ్ వేశారు. విద్యార్థులు యిష్టమైన వాళ్ళు రావచ్చుని అన్ని క్లాసులకు సర్క్యులర్ పంపించారు. ఆ కోతిమూక ఎలాగు వస్తారు. మళ్ళీ గొడవ వస్తుంది. ఎందుకు లేని పోని బెడదవెళ్ళక పోవడమే మంచిది అని, దివ్య నిర్ణయించుకుంది. కానీ స్నేహితులు బలవంతం చేయడంతో వెళ్ళక తప్పలేదు.

ఆమె అనుకున్న ప్రకారమే రాజశేఖర్, అతని స్నేహితుల అల్లరి బస్సులోనే ప్రారంభ మయ్యింది.

రాజశేఖర్ ఒక అట్టపెట్టె తీసుకు వచ్చి డ్రైవర్ సీట్ పక్కన నిలబడ్డాడు.

అందరూ అతనివైపే ఆత్రుతగా చూస్తున్నారు.

"మైడియర్ ఫ్రెండ్స్ ఈ అట్టపెట్టెలో అరవై చీటీలు వున్నాయి. ప్రతి ఒక్కరు ఒక్కొక్క చీటి తీసుకోవాలి. చీటిలో ఎవరికి ఏది రాసి వుంటే దాని ప్రకారం చేయాలి" అని అనౌన్స్ చేశాడు అతడు.

బస్సులో ఒకటే అరుపులు, నవ్వులు, కేకలు, రణగొణధ్వనులు బస్సు వేగాన్ని పెంచాయి.

ప్రతి ఒక్కరూ గుండెలు అరచేతిలో పెట్టుకొని అట్టపెట్టెలోంచి చీటి తీసుకుంటున్నారు. దివ్య వంతు వచ్చింది. రాజశేఖర్ మొఖం వైపు చూడకుండా నిర్లక్ష్యంగా అట్టపెట్టెలోంచి చీటి తీసుకోవాలనుకుంది. కానీ తలఎత్తి అతని ముఖం వైపు చూడక తప్పలేదు. రాజశేఖర్ తనముందు అట్టపెట్టె పట్టుకుని "తీసుకో" అన్నట్లు చూస్తున్నాడు. చిన్నికళ్ళే అయినా ఎంతకాంతి ఆకళ్ళల్లో? పెదాలపై చిరునవ్వు కళ్ళ కాంతితో దోబూచు లాడుతోంది. ఒత్తయిన తలకట్టు. గరుకు తేలని చెంపలు. అందమైన తెల్లటి ముఖంలో ముక్కును ముందుకు వెళ్ళనీకుండా ఆపినట్లు పెన్సిల్‌తో చిన్నగీత గీసినట్లు వుండే

నల్లటి మీసం. ఎత్తైన విగ్రహం. అన్నిలక్షణాలు బాగున్నాయి. ఒక్కో టి లక్షణం తప్ప -- అని మనసులో అనుకుంటూ అట్టపెట్టిలోంచి చీటీ తీసుకుంది. .

అతను యింకొక సీట్ వైపు కదిలాడు.

దివ్య ఆ చీటీ విప్పి చూసింది. అంతే' ఆమె గుండె ఆగిపోయింది. వెంటనే చీటిని గుప్పెట్లో దాచేసింది.

అందరికీ చీటీలు పంచిన తర్వాత రాజశేఖర్ మళ్ళీ డ్రైవర్ సీట్ దగ్గరికి వచ్చి నిలబడి "ముందుగా మొదటి సీట్ నుంచి మొదలు పెడదాం" అన్నాడు.

బస్సులో కేకలు, అరుపులు ఎక్కువయ్యాయి.

మొదటి సీట్లో కూర్చున్న అబ్బాయి లేచి- తన చేతిలో చీటీని విప్పి చూపిస్తూ, "తల్లి పాలు- కలిగే లాభాలు" అని చదివి- "నాకు తెలియదు.... నాకు తెలియదు' ... అని ఏడుపు స్వరంలో అరవ సాగాడు.

బస్సులో అందరూ "చెప్పాల్సిందే! చెప్పాల్సిందే",. అని గట్టిగా అరిచారు.

తప్పదన్నట్టు- "తల్లిపాలు వలన బిడ్డకు పోషకాహారం లభిస్తుంది. బిడ్డ ఆరోగ్యంగా వుంటుంది. తల్లి పాళ వలన.... తల్లి పాలవలన....' అని బిక్క చచ్చిన మొహంతో నానుస్తున్నాడు.

ఇంతలో ఒకడు "తల్లి పాలు వెచ్చ పెట్ట నక్కర లేదు" అన్నాడు.

"చక్కర కోసం రేషన్ షాప్‌ల చుట్టూ తిరగ నక్కర లేదు."

"ఫీడింగ్ బాటల్ కొసం వెతుక్కో నవసరం లేదు."

"పాల కోసం పాలబూత్‌ల చుట్టూ ఉదయం, సాయంత్రం పడిగాపులు కాయనక్కర లేదు".

"ఎప్పుడు కావాలంటే అప్పుడు దొరుకు తుంది."

'అన్నిటి కంటే అతి ముఖ్యమైన లాభం ఒకటి వుంది" అన్నాడు యింకొకడు.

అందరూ "ఏమిటబ్బా" అని ఆలోచనలతో బుర్ర గోక్కుంటున్నారు.

"పిల్లి తాగేస్తుందని భయం లేదు" అన్నాడు గట్టిగా ఒకతుంటరి.





అందరూ పగలబడి నవ్వుతున్నారు.

దివ్యకు మాత్రం నవ్వు రావడం లేదు. సీట్లో బిగుసుకు పోయి కూర్చుంది. చేతిలో చేయి నలుగుతోంది. ఒక్కొక్కరు తమ చీటీ ప్రకారం చెప్పడం, చేయడం చేస్తున్నారు. దివ్యకు గుండె దడగా వుంది. పక్కనే వున్న శిల్పకు తన చీటీ విప్పి చూపించింది.

అందులో

"ఐ లవ్‌యూ అని ఏ అబ్బాయి దగ్గరైనా అందరూ వినేట్టు చెప్పాలి" అని రాసివున్న దివ్య చీటీని శిల్ప చదివింది.

"బాబోయ్" అని గుండెల మీద చేయి వేసుకుంది శిల్ప.

"ఏమే ఎలాగే" దీనంగా అడిగింది దివ్య.

"నువ్వేం భయపడ వద్దు. రాజశేఖర్ దగ్గరికి వెళ్ళి ఈ చీటీలో వున్న మాట అనెయ్. అతనంటే అందరికీ గౌరవం. భయం. తర్వాత ఎవ్వరూ నిన్ను ఏడిపించరు."

"ఛీ... ఛీ... ఆ వానరుడి దగ్గరనా" నేను అనను.

"లేకపోతే యింకెవరి దగ్గర ఆ మాట అన్నా నిన్ను అందరూ ఏడిపిస్తారు" అంది శిల్ప.

దివ్య ఆలోచనలో పడింది. శిల్ప చెప్పింది నిజమే అనిపించింది. ఇంతలో దివ్య వంతు వచ్చింది. కాళ్ళు చేతులు వణుకుతున్నాయి. శిల్ప ధైర్యంగా వెళ్ళమని సైగ చేసింది. మెల్లగా లేచింది. రాజశేఖర్ దగ్గరకు వెళ్ళింది. అతను "దివ్యకు చీటీ ఏం వచ్చిందో," అని ఆలోచిస్తూ ఆమె వైపే చూస్తున్నాడు.

గుండె గొంతులోకి వచ్చేస్తుందేమో అన్నంత వేగంగా గుండె కొట్టుకుంటోంది. అతని వైపు చూడకుండా "ఐ లవ్ యూ" అని గట్టిగా అనేసి ఒక క్షణంలో వచ్చి తన సీట్‌లో కూలబడింది ఆమె.


ఆ మాట విన్న వెంటనే రాజశేఖర్ ఊపిరి పీల్చడం కూడా మరచిపోయి స్థాణువులా నిలబడిపోయాడు.

ఎలా చెప్పిందో ఆమెకు తెలియడం లేదు. ఒళ్ళంతా చెమటతో తడిసి అదురుతోంది.

## ఆటలు – అద్భుతాలు

# రాకెట్ కారు

రాకెట్– శక్తితో నడిచే పందెపు కారును 1928 లో బెర్లిన్‌లోని ఆవస్ ట్రాక్ పైన ఫ్రిట్జ్ వాన్ ఒపెల్ నడిపారు. అది ఎనిమిది సెకన్లలోనే గంటకు 0 కి.మీ. వేగం నుంచి 100 కి.మీ. వేగానికి చేరగలిగింది.



DIST. BY ASIA FEATURES

## ప్రేమకాటు

అతడి గుండె తడబడుతూ అదురుతోంది.

"దివ్య అన్న మాట నిజమేగా... దివ్య... నన్ను ప్రేమిస్తోందా?" అదేదో తెలియని అనుభూతి అతన్ని ముంచెత్తుతూంటే, నిశ్శబ్దంగా వెళ్ళి తన సీట్లో కూర్చున్నాడు. దివ్య అన్న మాట పదే పదే తలచుకొనేకొద్దీ అతనికి కరెంట్ మనసులో పాకుతున్నట్లుంది.

బస్సు అరకు చేరింది.

విద్యార్థులందరు అక్కడ చూడాల్సిన స్థలాలంతా తిరిగారు. కానీ రాజశేఖర్ గది ఒదిలిపెట్టి ఎక్కడికీ కదలలేదు. రాజశేఖర్ యిలా కామ్‌గా అయిపోవడం అల్లరి మూకకు నచ్చలేదు.

తిరుగు ప్రయాణంలో కూడా రాజశేఖర్ ఎవరితోనూ మాట్లాడలేదు.

ఇది గమనించిన శిల్ప- "దివ్యా! గురుడు అలా అయిపోయాడేంటి నువ్వు అన్న మాటతో," అని బస్సులో మెల్లగా అడిగింది.


"డబ్బున్న వాళ్ళు ఎలా అయినా నటించగలరు బాబూ! మనల్ని ఏడిపించటానికి ఏం ఎత్తు వేస్తున్నడో, అతని ప్రసక్తి మనకొద్దు" అంది దివ్య.

* * *

"ఒరేయ్! దివ్యను నేను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నానురా... ఆమెను పెళ్ళి చేసుకోవాలి. తనేనా జీవిత భాగస్వామిని... తనే నా సర్వస్వం... తనే నా జీవితం..." ఒక్కొక్క మాట రాజశేఖర్ గుండెల్లోంచి వస్తున్నాయి.

"సరేరా బాబూ! పరీక్షలు అయిపోయిన వెంటనే అమ్మా నాన్నతో ఆ అమ్మాయిని పెళ్ళి చేసుకుంటానని చెబుతానన్నావు. తర్వాత ఏమో! రిజల్ట్సు వచ్చాక చెబుతానన్నావు రిజల్ట్ వచ్చింది, ఫస్ట్ క్లాసులో పాస్ అయ్యావు. ఇప్పుడు మీ నాన్న నిన్ను మీ కంపెనీకి మేనేజింగ్ డైరెక్టర్ కూడా చేశారు. ఇంకా ఎప్పుడు చెబుతావురా మీ పేరెన్ట్సుకి." అన్నాడు మధు.


"... దివ్య ఏ రోజైతే నిన్ను ప్రేమిస్తున్నాను అందో ఆ రోజే మానసికంగా మా యిద్దరికి పెళ్ళి అయిపోయిందిరా. నా మాట మమ్మీ, డాడీ ఎప్పుడూ కాదనరు. నా ఆశయం ఒకటే నా భర్త ఫలానా అని దివ్య గర్వంగా చెప్పుకునే స్థాయికి నేను ఎదగాలనుకున్నాను ఎదిగాను. ఈ రోజు కోసమే ఎదురు చూశానురా"





# ఒకే రోజు అతి ఎక్కువ పరుగులు

ఒకే రోజు అతి ఎక్కువ పరుగులు సాధించిన క్రికెట్ పోటీ 1948 లో జరిగింది. ఈ పోటీలో ఎసెక్స్‌పై ఆస్ట్రేలియా 721 పరుగులు సాధించింది.



# నురుగుపై క్రీడ

నురుగుపై తేలియాడడం సాంప్రదాయిక పోలీనేషియన్ క్రీడ. ఒక సందర్భంలో అది నీతి బాహ్యమైనదని తలచి దాన్ని నిషేధించారు. ఆస్ట్రేలియాలోని సిడ్నీలో 1966 లో ప్రపంచ ఛాంపియన్ షిప్‌లు మొదలయ్యాయి.

"అయితే అబ్బాయిగారు పూర్తిగా కాంతా విధేయులన్నమాట".

"వున్న మాటే."

ఇద్దరూ నవ్వుకున్నారు.

ఇంతలో సినిమా మొదలయింది.

ఇద్దరూ సినిమా చూడటంలో మునిగిపోయారు. కాసేపటికి తమ ముందు సీట్లో ఎవరో ఒక యువక జంట వచ్చి కూర్చున్నారు.

"శేఖర్! ఇప్పుడు మనం రెండు సినిమాలు చూస్తాంరా!ఒకటి ఫ్రీషో అనుకో" అన్నాడు మధు.

"ఒరేయ్! ఊరుకోరా! కాలేజీవదిలేసినా నువ్వు యింకా ఈ బుద్ధులు వదల్లేదురా" అన్నాడు శేఖర్.

"సరేలేరా బాబూ! నన్ను ఎవరైనా అందమైన అమ్మాయి ఐ లవ్ యూ అంటే, నేను నీలా సిన్సియర్‌గా మంచి బాలుడు అయిపోనూ" నవ్వుతూ అన్నాడు మధు.

ఇద్దరూ నవ్వుకున్నారు.

ఇంతలో ఇంటర్‌వెల్ అయింది.

ముందుసీట్లో కూర్చున్న జంటలోని అతను లేచి వెళ్ళబోతూ వెను దిరిగి చూశాడు. వెంటనే "హల్లో సార్" అన్నాడు రాజశేఖర్‌కి చేయి అందిస్తూ-

"హల్లో రమేష్ " అంటూ రాజశేఖర్ అతనికి చేయి అందించి "ఒరేయ్ మధూ! రమేష్‌గారని మా ఆఫీస్‌లో ఇంజనీరింగ్ సూపర్‌వైజర్‌గా పని చేస్తున్నారు," అని మధుకు పరిచయం చేశాడు. ప్రతి నమస్కారం చేశాడు రమేష్.

"రమేష్‌గారు! మీరు ఈ రోజు నుంచి ఆఫీసుకు శెలవు పెట్టినట్టు వున్నారు" అడిగాడు రాజశేఖర్.

"అవును సార్! రేపు ఉదయం నేను, మా మిసెస్ ఊటీ వెళుతున్నాం... ఓ సారీ!" అని దివ్య వైపు చూసి "నా మిసెస్ పేరు దివ్య", దివ్యను రాజశేఖర్‌కు పరిచయం చేశాడు రమేష్.

దివ్య "నమస్తే" అని తల ఎత్తి చూసి ఆశ్చర్యపోయింది.

రాజశేఖర్‌కు చూస్తున్నది కలో, నిజమో అర్థం కాలేదు. దివ్య మెడలోని మంగళ సూత్రం నిజమనే చాటుతోంది. యాంత్రికంగా "నమస్తే," అన్నాడు అతని గుండెల్లో అగ్ని పర్వతాలు బ్రద్దలవుతున్నాయి.

"ఏమండీ! రాజశేఖర్‌గారు- నాతో పాటే కాలేజీలో చదివారు. కాకపోతే ఆయన ఫైనల్, నేను ప్రీవియస్, భర్తతో అని "బావున్నారా శేఖర్‌గారూ! పరీక్ష శెలవుల్లోనే నాకు పెళ్ళి చేశారు మా వాళ్ళు. తను ఫైనల్ చదవమంటున్నారు కాని నాకే ఇంట్రస్ట్ లేదు..." దివ్య చెబుతూ పోతోంది.

రాజశేఖర్ గుండెలో సూదులు దిగినట్లయ్యింది. గంజిలో పడ్డ ఈగలా అతని మనసు కొట్టు మిట్టాడుతోంది. ఎవరో తన హృదయాన్ని నిలువునా కోస్తున్నట్లు ఇది అని చెప్పలేని బాధ దివ్య చెబుతున్నది ఏమీ తనకు వినిపించడం లేదు. కళ్ళ ముందు చీకటి కమ్మినట్లయ్యింది. తూలి ముందుకు పడబోయినా నిలదొక్కుకున్నాడు.

"ఏమయ్యిందండీ" అని అదుర్దాగా అడిగారు రమేష్, దివ్య.

"అబ్బే ఏం లేదు. కాస్త తల నొప్పిగా వుంది అంతే! మధు వెళ్ళిపోదాం. వస్తానండి సార్," అని సమాధానం కోసం ఎదురు చూడకుండా వడి వడిగా థియేటర్ బయట వున్న కారులో వచ్చి కూర్చున్నాడు. మధు కారు డ్రైవ్ చేస్తున్నాడు.

రాజశేఖర్ కళ్ళల్లో నీటి పొర తేలింది.

"శేఖర్! దివ్యను నువ్వెంతగా ప్రేమించావో నాకు తెలుసు. అయినా తప్పదు. ఆమెను మరిచిపోరా! దివ్య వేరొకరి భార్య! నువ్వు "ఊ" అంటే దివ్యకంటే అందగత్తెలు క్యూలో నిలబడతారు, ఆలోచించు. నీ భవిష్యత్తును పాడు చేసుకోకు, ప్లీస్..." ఓదార్పుగా భుజం తడుతూ అన్నాడు మధు.

"భవిష్యత్తు! హు... ఇంకెక్కడ భవిష్యత్తురా? దివ్య లేకుండా నాకు భవిష్యత్తు లేదు... జీవితం లేదు..." అని తనలో తాను ఏదో గొణుక్కుంటూనే వున్నాడు శేఖర్. "నేను ఇది సహించలేకుండా వున్నానురా- దివ్యను వేరొకరి భార్యగా చూడలేను," ఈర్ష్య నిండిన స్వరంతో మళ్ళీ అన్నాడు శేఖర్.

"ఒరేయ్! నిజమైన ప్రేమ స్వార్థాన్ని కోరుకోదురా"

"చెప్పడానికి ఏదైనా బాగుంటుందిరా. తనదాకా వస్తే కాని ఆ బాధ అర్థం కాదు".

"ఇక ఆమెను మరచిపోయి వేరే పెళ్ళి చేసుకో హాయిగా. దివ్య హాయిగా కాపురం చేసుకొంటోంది. ఆమె ఎక్కడ వున్నా సంతోషంగా వుండాలని కోరుకోరా. అదే నీ ప్రేమకు అర్థం. అనవసరమైన ఆలోచనలతో నీ మనసు పాడు చేసుకోకు."

రాజశేఖర్ ఇంటి దగ్గర ఆగింది కారు.

"నీకు చెప్పే అంతటి వాడిని కాదు ఆలోచించు" శేఖర్ కారు దిగుతూంటే మళ్ళీ ఒకసారి ధైర్యం చెప్పాడు మధు.

రాజశేఖర్ మధు వంక నిస్తేజంగా చూసి వెళ్ళిపోయాడు.

* * *

రాజశేఖర్ నిలుచున్న చోట నిలుచో లేక,



# న్యాయపీఠం



బి.బి.రావు. ఎమ్.ఏ.ఎల్ఎల్.బి.

బరోడా నగరంలోని పోలీసులు ఇద్దరుకంటె ఎక్కువ మంది మోటారు సైకిలు లేదా స్కూటర్ల మీద వెళ్ళుతూ వుంటే అరెస్టు చేస్తున్నారని అలా చెయ్యకుండా ఆదేశాలు జారీ చెయ్యాలని ప్రభుదాస్ హైకోర్టులో రిట్ పిటీషన్ పెట్టుకున్నాడు. స్కూటర్ మీద ప్రయాణం చేస్తున్న వారిని అందరిని పోలీసులు పోలీస్ స్టేషన్‌కు తీసుకొని వెళ్ళి భారత శిక్షాస్మృతిలోని 279 సెక్షను క్రింద నేరం చేసినట్టు కంప్లయింట్ రాసి బెయిలు మీద విడిచి పెడుతున్నారని ఈ విధమైన అరెస్టులు జరుగకుండా నిరోధించాలని పిటిషన్‌లో హైకోర్టుకు విన్నవించుకున్నాడు. పోలీసువారు ద్విచక్ర వాహనంపై ఇద్దరు కూర్చోడానికి డిజైను చేశారని వాదించారు. 279 సెక్షను ప్రకారం రోడ్డు యొక్క కండిషన్, ట్రాఫిక్‌ను బట్టి, వాహనాన్ని నడిపే విధానం బట్టి నేరము ఆధారపడి వుంటుందని కూడా వాదించారు. 279 సెక్షను క్రింద నేరం చేసిన వారికి బెయిలు ఇవ్వవచ్చును. అయినప్పటికి ఇది కాగ్నిజబుల్ నేరం గనుక నేరం చేసిన వారిని పోలీసు కానిస్టేబుల్ అరెస్టు చేసి సబ్ ఇన్స్పెక్టర్ ముందు హాజరు పర్చాలి. కంప్లయింట్ రాసిన తర్వాత పోలీస్ ఆఫీసర్ జామీను మీద విడిచి పెడతారు, అని హైకోర్టులో పోలీసువారు వాదించారు. (కాగ్నిజబుల్ నేరం అంటే వారెంటు లేకుండా పోలీసువారు ఈ సెక్షన్ క్రింద

## స్కూటర్పై ఇద్దరుకంటె ఎక్కువ మంది వెళ్తే అరెస్టు చెయ్యరాదు

అరెస్టు చెయ్యవచ్చును) హైకోర్టు వారు తమ తీర్పులో సెక్షను 279లో దుడుకుగాను, నిర్లక్ష్యంగాను వాహనం నడిపినందుకు మనిషి ప్రాణానికి ముప్పు కలిగించు విధంగా లేదా గాయం కలిగించునట్లు వాహనం నడిపినట్లయితే ఈ సెక్షను వర్తిస్తుంది అని పేర్కొన్నారు. మొట్టమొదట వాహనం నడిపే వ్యక్తి మాత్రం నేరం చేసినట్టు అవుతుంది కాని వెనుక కూర్చునే వ్యక్తి కాని వ్యక్తులుగాని కారు. అంతే కాకుండా అలా నడిపిన వ్యక్తి దుడుకుగాను, నిర్లక్ష్యంగా వాహనం నడిపి ఈ సెక్షను క్రింద నేరం చెయ్యాలి. అందుచేత మోటారు సైకిలు లేదా స్కూటరు మీద ఇద్దరుకన్నా ఎక్కువమంది ప్రయాణం చేసినప్పుడు భారత శిక్షాస్మృతిలోని 279 సెక్షను క్రింద నేరం చేసినట్టు పోలీసులు అరెస్టు చెయ్యడం అన్యాయమని గుజరాత్ హైకోర్టు డివిజన్ బెంచివారు 1984లో తీర్పు చెప్పారు. అయితే డ్రైవర్ నేరం చేసినట్టు పరిగణించాలి గాని వెనుక కూర్చున్న పిల్లియన్ రైడర్ కాదని కూడా తీర్పు చెప్పారు. ఈ విధంగా ఇద్దరుకంటె ఎక్కువమంది ప్రయాణం చేసినప్పుడు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని 42 సెక్షన్ ప్రకారం వారి పేర్లు, చిరునామా అడిగి తెలుసుకోవచ్చును అని తీర్పు చెప్పారు. □

కూర్చున్న చోట కూర్చోలేక, పిచ్చిగా తన గదిలో రాత్రి అంతా కలయ తిరుగుతున్నాడు. కళ్ళు రెండు కోపంతో చింత నిప్పుల్లా వున్నాయి. జుట్టు పీక్కున్నాడు. తలను గోడకేసి కొట్టుకున్నాడు. గట్టిగా ఉగ్గబెట్టి ఏడవాలనిపిస్తోంది అతనికి. తన మీద తనకే అసహ్యం వేస్తోంది. కళ్ళలోని ఎర్ర జీరలు పాముల్లా మెదడులోకి పాకుతున్నాయి. అతని ఆలోచనలు విషం కక్కుతున్నాయి.

"రమేష్ భార్యగా దివ్యను ఊహలో కూడా తలచుకోలేను. దివ్య నాది. నా సొంతం. కానీ ఆ రోగ్ దివ్యను పెళ్ళి చేసుకున్నాడు. పెద్ద వాళ్ళు బలవంతం మీదనే దివ్య ఈ పెళ్ళి చేసుకొని వుంటుంది. దివ్యకు నేనంటే యిష్టమే!

లేకపోతే ఆ రోజు అందరి ముందు 'నిన్ను ప్రేమిస్తున్నాను" అని నాతోనే ఎందుకు చెబుతుంది. నేనే వెధవని ఆమె మనసు విప్పి చెప్పిన తర్వాత యింత ఆలస్యం చేశాను. ఇన్ని రోజులు దివ్యను నా గుండెల్లో దేవతగా ఆరాధించాను. ఆమె ఆలోచనలతోనే జీవించాను. ఇప్పుడు... దివ్య లేకుండా నేను బతకలేను. ఏమైనా సరే దివ్య నాకు కావాలి. దానికి నేను ఏం చేయటానికైనా సిద్ధమే. ఇందుకు దేవుడు నాకు ఏ శిక్ష విధించినా భరిస్తాను. దివ్య నాతోడు కావాలి. దివ్య! నీకోసమే సాహసానికి పూనుకుంటున్నాను. అది నిన్ను బాధ పెట్టచ్చు. నన్ను క్షమించు. నువ్వు నాదానివి కావాలి. అప్పుడే

## ప్రేమకాటు

నాగుండెకు మనశ్శాంతి. ఇక దివ్య నాదే... దివ్య నాదే..." అని ఆలోచిస్తూ దృఢమైన నిర్ణయానికి వచ్చిన రాజశేఖర్ ముఖంలో కఠినంగా క్రూరత్వం చోటు చేసుకుంది.

"రమేష్! రేపే కదా నా దివ్యతో నువ్వు ఊటీ వెళ్ళేది..." అని విషపు నవ్వుతో కసిగా అనుకున్నాడు.

*　　*　　*

"సార్! పని అయిపోయింది" అన్నాడు వచ్చిన వ్యక్తి.

ఆ వ్యక్తి కోసమే ఎదురు చూస్తున్న రాజశేఖర్ "ఊటీ నుంచి ఎప్పుడొచ్చావ్?" ఆత్రుతగా అడిగాడు.

"యిప్పుడే వచ్చాను సార్. మీరు చెప్పిన పని నిన్న సాయంత్రం పూర్తి చేశాను."

"వెరీ గుడ్" అని ఆనందంగా వెంటనే బ్రీఫ్‌కేస్ తీసుకొచ్చి ఆ వ్యక్తికి యిచ్చాడు రాజశేఖర్.

బ్రీఫ్‌కేస్ తెరచి అందులోని నోట్ల కట్టలు చూశాడు ఆ వ్యక్తి. సంతోషంగా తల పంకించి వెళ్ళిపోతున్న అతను, ఏదో గుర్తుకు వచ్చినట్టు వాకిట్లో ఆగిపోయాడు. మళ్ళీ రాజశేఖర్ వైపు చూసి-

"సార్! ఒక చిన్న పొరపాటు జరిగిపోయింది. మీరు చెప్పినట్టుగా రమేష్‌ని అనుసరించాను. హోటల్లో వాళ్ళు దిగిన గదికి పక్కనే గది తీసుకున్నాను. సమయం కోసం పొంచి వున్నాను. నిన్న సాయంత్రం అతని భార్య స్నానం చేయడం కోసం బాత్‌రూమ్‌కు వెళ్ళింది. వాళ్ళ మాటలు విన్న నేను అదే అదనుగా, ఆమె వచ్చేలోపు పని పూర్తి చేయాలని వాళ్ళ గదిలోకి వెళ్ళాను. బయట బాగా చలిగా వుండటం వలన జన సమ్మర్దం లేదు. అతను పడమటి దిశలో సూర్యుడు అస్తమయాన్ని చూస్తూ అద్దాల కిటికీ పక్కన నిలబడి వున్నాడు. రెప్పపాటులో అతని ముందు వెళ్ళి నోరు మూసి, కత్తితో ఒక పోటు పొడిచాను. అదే సమయములో బాత్ రూమ్ నుంచి వెలుపలికి వచ్చిన అతని భార్య ఇది చూసి కెవ్వున అరిచింది. నా ఆచూకీ ఎవరికైనా తెలిసిపోతుందేమో అనే భయంతో అదే కత్తితో ఆమెను చంపేశాను." అని తన పని అయిపోయినట్టు వెళ్ళిపోయాడు ఆ వ్యక్తి.

ఆ మాట వినగానే రాజశేఖర్ పక్కనే వున్న సోఫాలో కుప్ప కూలిపోయాడు. □

## హృదయం

సుందరమైన ఈ ప్రకృతిలో
అపురూపమైన అందాలు కోకొల్లలు
కళ్ళ కెమేరాతో ఫోటో లెన్నో తీసా!
'గుండె ఆల్బమ్‌లో పదిలంగా దాచేసా'

—దాసరి విజయ